

కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో విప్ గాంధీ

## యువతకు అండగా ప్రభుత్వం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్ , అక్టోబరు 16 : తమ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో యావత్ యువత బీఆర్ఎస్‌వైపే మొగ్గుచూపుతున్నారని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ సైబర్ వ్యాలీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది యువకులు డివిజన్ నేతలు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విప్ గాంధీ మాట్లాడుతూ ప్రతిపక్షాలవి కల్లబొల్లి మాటలని యువత సహా ఏ ఒక్కరికి వారిపై విశ్వాసం లేదన్నారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల సంపూర్ణ మద్దతుతో మూడోసారి ఘన విజయం సాధించటం తథ్యమని గాంధీ పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్, దామోదర్, గోపి , అశోక్, రాజు, శామ్యూల్, సాయి , చైతన్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.


కవాడిగూడలో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

## మూడోసారి బీఆర్ఎస్‌దే విజయం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలిపారు. ఆదివారం రాత్రి కవాడిగూడ డివిజన్ దోమలగూడ జేబీ అపార్ట్‌మెంట్ వద్ద దూల శ్రీనివాస్ గౌడ్, నాగుల సాగర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయ్, అనురాగ్ గౌడ్, రామకృష్ణ గౌడ్‌తో పాటు పలువురు మహిళలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జయసింహ, కవాడిగూడ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయి కృష్ణ, మాజీ అధ్యక్షుడు రాంచందర్, గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, ప్రభాకర్, విద్యాసాగర్, విజయ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, దుర్గ స్వామి, శ్రీహరి, కరికె కిరణ్ కుమార్, సందీప్, సంతోష్, రాజు, వల్లాల రవి యాదవ్, జమాలొద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం ఖాయం

- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు
- పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, టీడీపీ నాయకులు

బడంగ్‌పేట, అక్టోబర్16: సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరుతున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల, మంఖాల్‌కు చెందిన బీజేపీ ,టీడీపీలకు చెందిన నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తుక్కుగూడ పరిధిలోని ప్రజయ్ క్లబ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు.



మంఖాల్ బీజేపీ, టీడీపీ నాయకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

కార్యక్రమంలో కౌన్సిలర్స్ బూడిద తేజస్విని, రవినాయక్, సుమన్ లావణ్య , రాజు, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేశ్, శ్రీనివాస్, బషీర్, సామేల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి గులాబీ జెండా ఎగురవేస్తాం

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


ప్రకాశం పంతులు నగర్‌లో కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌గౌడ్

దుండిగల్,అక్టోబర్ 16: బీఆర్ఎస్ శక్తి వంతమైన పార్టీ అని, అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేసి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని ప్రకాశం పంతులు నగర్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఫోరం ప్రతినిధులు తెలంగాణ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా సుంకరి చందు ఆధ్వర్యంలో పలువురు బీజేపీ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు సుమారు 200మంది బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతికార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.

## పేదల సంక్షేమమే లక్ష్యంగా మ్యానిఫెస్టో

- ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి, అక్టోబర్ 16: పేదల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను రూపొందించారని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. సోమవారం వెంకటాపురం డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై గ్యాస్‌బండ మోపిందన్నారు. పేదలకు అండగా ఉండటానికే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. నగరంలో మరో లక్ష డబుల్ బెడ్రూంలు కట్టి అర్హులైన వారికి అందజేయనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, కృష్ణ, కృష్ణగౌడ నవీన్, సంతోష్, టింకు, జగ్గు, రాజీవ్‌కుమార్, రాధ, రాజ్యలక్ష్మి, ఆశా రాణి, శ్రీధర్, గౌరి, పద్మా, చంద్రకళ, మైసయ్య, నర్మల తదితరులు పాల్గొన్నారు.


వెంకటాపురం డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

## మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్

- మల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 16: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అవుతుందని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి యాప్రాల్‌లో పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు పార్టీ కోసం నిరంతరం కష్టపడాలని కోరారు.

# మరోసారి భారీ మెజారిటీతో గెలిపించండి


వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 16: వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తన ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్ట నుంచి సోమవారం ప్రచారాన్ని ప్రారంభించారు. పార్సిగుట్ట, సంజీవపురం, అశోక్‌నగర్, మధురానగర్, రాజీవ్‌నగర్, అంబర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### గులాబీ వనంగా పార్సిగుట్ట

సికింద్రాబాద్, అక్టోబర్ 16: పార్సిగుట్ట గులాబీ వనంగా మారింది. డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పద్మారావుకు పజలు బ్రహ్మరథం పట్టారు. మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.


ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేస్తున్న పోచమ్మ టెంపుల్ ఫేజ్-2 కాలనీవాసులు

## బీఆర్ఎస్‌కే మా మద్దతు

ఉప్పల్, అక్టోబర్ 16 : ఎన్నికల ప్రచారంలో భాగంగా నాచారంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం షురూ చేశారు. నాచారంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాదయాత్రను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. నాచారం డివిజన్‌లోని రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచమ్మ టెంపుల్ ఫేజ్-2 సభ్యులు కాలనీవాసులు బీఆర్ఎస్‌కే తమ మద్దతు అని ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.